# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :269 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 27-02-2025 పేజీలు :4 వెల : 2రూ


### బల్క్‌డ్రగ్స్, వ్యాక్సిన్ క్యాపిటల్‌గా

## హైదరాబాద్..

రెండు రోజుల పాటు కొనసాగిన బయో ఆసియా సమ్మిట్ విజయవంతంగా ముగిసింది. అంచనాలకు మించి పెట్టుబడులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ వేదికగా 22వ బయో ఆసియా సమ్మిట్ సక్సెస్‌ఫుల్‌గా ముగిసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ముగింపు వేడుకలో పాల్గొన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్ మరియు బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నాయన్నారు.మోదీ నేతృత్వంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. బల్క్ డ్రగ్ క్యాపిటల్, వ్యాక్సిన్ క్యాపిటల్‌గా హైదరాబాద్ పురోగతి సాధించిందన్నారు. బయో ఆసియా సమ్మిట్‌ను సక్సెస్ చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించారు కిషన్ రెడ్డి. బయో సదస్సుకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు మంత్రి శ్రీధర్ బాబు . గతేడాది కంటే ఈసారి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధుల బయో ఆసియా సదస్సుకు హాజరయ్యారు. 7వందల స్టారపట్ కంపెనీలు, 80కి పైగా ప్రముఖ సంస్థలు ఈ వేదికగా తమ ఆవిష్కరణలను పరిచయం చేశాయి.





# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ...

ప్రధానమంత్రి నరేంద్ర మోదితొ తెలంగాణ ముఖ్యమంత్రి రెవంత రెడ్డ భెటి అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా %యాదీజ% టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు.. ప్రధానంగా 5 అంశాలపై వినతులు సమర్పించారు సీఎం రేవంత్%ౌ% మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి సాయం చేయాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేస్ %-% 2 కోసం రూ. 22 వేల కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.. రీజనల్ రింగ్ రోడ్డులో దక్షిణ భాగాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు.. డ్రై పోర్ట్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు సమాంతరంగా గ్రీన్ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. మూసీ పునరజ్జీవన ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలన్నారు. గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసి ప్రాజెక్టు ఉంటుందని.. గోదావరి నదిని మూసితో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించాలని కోరారు. 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలన్నారు. వరద నివారణకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, కరకట్టల బలోపేతం చేయాలని.. దీనికోసం నిధులు కేటాయించాలని కోరారు.

## కాంగ్రెస్ మూర్ఖుల్లారా కళ్లు తెరిచి చూడండి



“కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని ప్రచారం చేసిన కాంగ్రెస్ మూరు?ల్లారా.. సిద్దిపేటతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గలగల పారుతున్న గోదావరి జలాలను కళ్లు తెరిచి చూడండి” అని ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలంలోని విఠలాపూర్, రంగాయపల్లి గ్రామాల వద్ద రంగనాయక సాగర్ నుంచి కాలువలోకి నీటి విడుదలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ గాంధీభవన్‌లో కూర్చొని మాట్లాడటం కాదని, గ్రామాల్లోకి వచ్చి పారుతున్న గోదావరి జలాలను చూసి మేల్కోవాలని సూచించారు. తెలంగాణకు కాళేశ్వరం వర ప్రదాయిని అని, ప్రాజెక్టు ద్వారా సిద్దిపేట, యాదాద్రి, మెదక్ సహా పలు జిల్లాల్లో బంగారం లాంటి పంటలు పండుతున్నాయని చెప్పారు. కాళేశ్వరమే లేకుంటే ఈ ప్రాంతమంతా ఏడారేనని, బోరుబావుల్లో చుక్క నీరు ఉండేది కాదని, కాలువల ద్వారా ఒక్క పంట పండేది కాదని తెలిపారు.రాష్ట్రంలో రెండు పంటలు పండుతున్నాయంటే కాళేశ్వరం వల్లేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కూలిందంటూ కాంగ్రెస్ నాయకులు దొంగ మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, అనంతగిరి.. ఇవన్నీ కాళేశ్వరంలో భాగం కాదా? అని ప్రశ్నించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాలో పెద్దవాగు, నల్లగొండ జిల్లాలో సుంకిశాల, పాలమూరులో వట్టెం పంప్ హౌస్, నిన్న ఎస్ఎల్‌బీసీ కలిపి నాలుగు ప్రాజెక్టులు కుప్ప కూలాయని ధ్వజమెత్తారు. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ కుంగితే బీఆర్‌ఎస్ నాయకులు తప్పుచేశారంటూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడిన సీఎం రేవంత్.. ఈ నాలుగు ప్రాజెక్టులపై ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. కాళేశ్వరం పిల్లర్ కుంగితే బీఆర్‌ఎస్ తప్పేనని నిందించిన రేవంత్‌రెడ్డి.. వారి పాలనలో నాలుగు ప్రాజెక్టులు కూలితే ప్రకృతి వైపరీత్యం అనడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా దోఖేబాజ్ మాటలు బంద్ చేయాలని హితువు పలికారు. 15 నెలలు గడుస్తున్నా కుంగిన పిల్లర్‌ను సరిచేయలేదని, ఇప్పటికైనా బాగుచేసి యాసంగికి సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సీఎంకు సిగ్గనిపించడం లేదా..?



‘ప్రధాన ప్రతిపక్షంపై సాగిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చాలదన్నట్లు.. ఇప్పుడు అధికార యంత్రాంగంపై కూడా వేధింపులకు దిగడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గనిపించడం లేదా..?’ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్) రిపోర్టుతో బీఆర్ఎస్ దార్శనిక పాలనకు, కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా బట్టబయలు కావడంతో సీఎంకు మింగుడుపడటం లేదని విమర్శించారు. వెబ్‌సైట్ నుంచి రిపోర్టును తొలగించి సంబంధిత అధికారులపై వేధింపులకు దిగడాన్ని ఖండిస్తున్నామని బుధవారం ‘ఎక్స్’లో పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను సురక్షితంగా కాపాడే విషయాన్ని విస్మరించి హస్తిన పర్యటనలతో హడావుడి చేస్తున్నారన్నారు.ఎన్నికలు, ఢిల్లీ టూర్లు అని తిరిగే రేవంత్‌కు పాలన అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ గతంలోనే చెప్పారని.. ఇన్‌స్టా రీల్స్ కాకుండా సీఎం ఆ వీడియో చూస్తే కొంచెమైనా విషయ పరిజ్ఞానం వస్తుందంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ మద్దతు ప్రకటించారు. దేశానికి అవసరమైనప్పుడు కుటుంబ నియంత్రణను సమర్థంగా పూర్తి చేసిన దక్షిణాది రాష్ట్రాలను అన్యాయం చేయడం తగదన్నారు. దేశానికి రాష్ట్రాలు అందించే ఆర్థిక సహకారం ఆధారంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐడీబీఐ బ్యాంకులో 650 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు

ఇండస్ట్రియల్ డెవల్‌పమెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ)లో 650 జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు 2025 మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే. పరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా నియామకం ఉంటుంది. ఎంపికైన వారు ‘పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్’(పీజీడీబీఎఫ) కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఏడాది పాటు ఉండే ఈ కోర్సులో ఆరు నెలలు క్లాస్ రూమ్ బోధన, తరువాత రెండు నెలలు ఇంటర్న్‌షిప్, నాలుగు నెలలు ఆన్‌జాబ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సులో నెలనెలా స్టయిఫండ్ ఇస్తారు. తర్వాత 6.5 లక్షల సంవత్సర ప్యాకేజీతో ఉద్యోగంలోకి తీసుకుంటారు. అభ్యర్థుల వయస్సు 2025 మార్చి 1 నాటికి 20 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలి. దరఖాస్తు దాఖలుకు చివరి తేదీ 2025 మార్చి 12. వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

## భాష పేరుతో డీఎంకే, బీజేపీ కపట నాటకాలు



భాష పేరుతో తమిళనాట డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కపట నాటకాలాడుతున్నాయని ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) అధినేత, సినీ హీరో విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించడానికి ఎల్కేజీ విద్యార్థుల్లా కొట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఒకరికొకరు

2లో

## భాష పేరుతో డీఎంకే, బీజేపీ కపట నాటకాలు

హ్యాష్‌ట్యాగ్‌లు వేసుకుని ఆటలాడుతున్నారని ధ్వజమెత్తారు. మహాబలిపురంలోని ఓ స్టార్ హోటల్‌లో బుధవారం జరిగిన టీవీకే పార్టీ ద్వితీయ వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రానికి అవసరాల మేరకు నిధులివ్వడం కేంద్రం బాధ్యత అని, కేంద్రం నుంచి నిధులు రాబట్టడం రాష్ట్ర ప్రభుత్వం విధి అని చెప్పారు. అయితే ఇటీవల విద్యా సంబంధిత నిధుల వ్యవహారంలో డీఎంకే, బీజేపీ ప్రభుత్వాలు తాయిలాల కోసం కొట్లాడుకునే చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీల నాటకాలు ప్రజలకు తెలిసిందేనన్నారు. 'వాట్ బ్రో... ఇట్స్ రాంగ్ బ్రో' అంటూ సినీ స్టయిల్‌లో చెణుకులు విసిరారు. అన్ని భాషలను గౌరవించాల్సిందేనని, అదే సమయంలో ఓ భాషను నిర్బంధంగా అమలు చేయాలని కేంద్రం ప్రయత్నించడం సమాఖ్య రాజ్యాంగ విధానానికి వ్యతిరేకమన్నారు. విద్యా విధానాలను అయోమయంలో ఉంచి, ఓ భాషను నెత్తికెత్తుకుని నిర్బంధంగా అమలు చేయడం ఏమిటి అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడో భాషను అమలు చేయడానికి ప్రయత్నిస్తే తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పెత్తందార్లను ఇంటికి సాగనంపడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


అవినీతిని అంతమొందించాలి: ప్రశాంత్ కిశోర్

టీవీకే వేడుకల్లో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంత అవినీతి ప్రస్తుతం తమిళనాడులో ఉందన్నారు. అవినీతిపరులను అంతమొందించాలని, ఈ సత్కార్యాన్ని విజయ్ నెరవేరుస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ గెలుస్తాడని, దానికి అవసరమైన అండదండలను తాను అందిస్తానని భరోసా ఇచ్చారు. విజయ్ పార్టీకి తాను వ్యూహకర్తగా పనిచేయడం లేదని, కానీ తమిళనాడులో కొత్త మార్పు కోసం ఆయనకు అండగా నిలిచానని వివరించారు. నాలుగేళ్ల క్రితమే తాను ఎన్నికల వ్యూహకర్త పని నుంచి వైదొలిగానని పేర్కొన్నారు. చివరగా డీఎంకేకు రాజకీయ సలహాదారుగా వ్యహరించానని గుర్తుచేశారు. విజయ్ పార్టీ అధికారంలోకి వచ్చేలోగా తాను తమిళం నేర్చుకుని ప్రసంగించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

'గెట్ అవుట్' పేరుతో సంతకాల ఉద్యమం

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపే లక్ష్యంతో 'గెట్ అవుట్' పేరుతో ఈ వేడుకల్లో సంతకాల ఉద్యమాన్ని విజయ్ ప్రారంభించారు. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన 'గెట్ అవుట్' బ్యానర్‌పై విజయ్ తొలి సంతకం చేశారు. ఆ తర్వాత పార్టీ ప్రముఖులు సంతకాలు చేశారు. అయితే ప్రశాంత్ కిశోర్ మాత్రం ఆ బ్యానర్‌పై సంతకం చేయడానికి నిరాకరించడం చర్చనీయాంశమైంది.

# హర హర నామ స్మరణతో మార్మోగిన శివాలయాలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 26) మహాశివరాత్రిని పురస్కరించుకొని హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమః శివాయ అంటూ శివాలయాలు మార్మోగాయి. బుధవారం తెల్లవారుజామునంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి శివుడిని దర్శించుకున్నారు.హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆదేవదేవుని మనసులో నింపుకున్నారు.మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మహాదేవాలయం మరియు ఆంజనేయ స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఉపవాసాలు, జాగారాలతో ఆ శివయ్యకు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు శివాలయాలకు పోటెత్తారు. పలు దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# అంగరంగ వైభవంగా లింగాలకుంటలో మహాశివరాత్రి మహోత్సవం

## ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎస్ హెచ్ ఓ పరశురాం

ఘట్కేసర్ ఫిబ్రవరి 26 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని లింగాలకుంటలో స్వయంభు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం నిర్వహించబడింది.

గుడి కమిటీ చైర్మన్ ఎన్ వై భాను ప్రకాష్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఘట్కేసర్ లోని భక్తులంతా శివాలయానికి విచ్చేసి దేవుని దర్శించుకున్నారు. శివాలయం మహోత్సవంలో భాగంగా శ్రీ వాసవి డాన్స్ అకాడమీ వారు పిల్లలు మరియు పెద్దల చేత క్లాసికల్ డాన్స్ నిర్వహించినారు. ప్రకాష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# లింగాల కుంటలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్ హెచ్ ఓ పరశురాం

ఘట్కేసర్ ఫిబ్రవరి 26 (నమస్తే హైదరాబాద్)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని లింగాలకుంటలో స్వయంభు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం నిర్వహించబడింది.

గుడి కమిటీ చైర్మన్ ఎన్ వై భాను ప్రకాష్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఘట్కేసర్ లోని భక్తులంతా శివాలయానికి విచ్చేసి దేవుని దర్శించుకున్నారు. శివాలయం మహోత్సవంలో భాగంగా శ్రీ వాసవి డాన్స్ అకాడమీ వారు పిల్లలు మరియు పెద్దల చేత క్లాసికల్ డాన్స్ నిర్వహించినారు.

ప్రకాష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బండారి దాస్, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## గ్రామాల్లో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

## వెంపటి పురాతన శివాలయానికి పోటెత్తిన భక్తులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 26: మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. తెల్లవారుజాము నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి శివాలయాలకు పోటెత్తారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ లో వందల ఏళ్ల నాటి పురాతన బోగలింగేశ్వర మహాశివుడి ఆలయం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పోటెత్తింది. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజికవేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయాల్లో ఈరోజు తెల్లవారుజాము వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రజలకు తీర్థప్రసాదాలను కందలను కొందరు పంచారు పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివునికి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు పట్టు వస్త్రాలు కూడా అందించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు అందించారు.

# శివాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## దాయం ఝాన్సీ రాజిరెడ్డి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 26: వెంపటి గ్రామంలోని వందల ఏళ్ల నాటి బోగలింగేశ్వర పురాతన శివాలయ అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం శివాలయంలో గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయంగా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెలిశాల వెంకన్న, వెంపటి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, సుదగాని రాజయ్య, బాషబోయిన వెంకన్న, అబ్బ గాని ఎల్లయ్య, దాసరి మల్లయ్య, మడిపెద్ది అంజయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నాతి రాణి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 26) నాగారం మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాతి రమేష్ భార్య రాణి ఇటీవల అనారోగ్యానికి గురై గుండెపోటుతో మరణించగా మంగళవారం దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాచిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 30 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం,50 కేజీల బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకటరెడ్డి, శీల కృష్ణమూర్తి, నాతి మహేష్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాతి శ్రీనివాస్,గ్రామ యూత్ అధ్యక్షుడు శీల రవీందర్,వెంకట్ రెడ్డి,మున్న,మహేష్ అజయ్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి.
## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యషిల్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో విఫల మైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు. కేవలం 12నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని యశిల్ గౌడ్ చెప్పారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరారు.

# ఎన్నికల ముందు (ఎల్ ఆర్ ఎస్) ఫ్రీగా ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది
## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**నమస్తే హైదరాబాద్ :** ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని డిమాండ్ చేశారు.



బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## పదవి విరమణ బాధాకరం ,:




**నమస్తే హైదరాబాద్ :**
పదవి విరమణ అంటే బాధాకరం కానీ ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనేది చేయాల్సిందే అని శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అర్జున్ కుమార్ అన్నారు, మంగళవారం శంకర్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో 32 సంవత్సరాలు పాఠశాల లో సభర్టీట్ గా చేసి పదవి విరమణ చేసిన చంద్ సుల్తానా ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా చంద్ సుల్తానా మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు పాఠశాల పిల్లలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అలాగే నాకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజంధర్ రావు, అశోక్,సరిత, సంధ్య, భాగ్యలక్ష్మి, స్వప్న, అన్నపూర్ణ,ఏ ఆనందం ఉమామహేశ్వరరావు, శరత్ చంద్ర, మల్లికార్జున్, శంకర్,సీ ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో అడ్వకసి అవగాహన సధస్సు.




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కు చెందిన. సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజకుమార్ గారు విచ్చేసినారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజకుమార్ గారు మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ నిర్మూలించడానికి కౌన్సిలర్స్,ల్యాబ్ టెక్నీషియన్స్ వివిధ స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి.ఈ పనిలో భాగంగా మార్చి నెలాఖరు వరకు ఎక్కువ మందికి పరీక్షలు జరిపి వారికి కావలసిన అవసరాలను గుర్తించి వారికి సేవలందించి ఎయిడ్స్ రహిత నల్లగొండ నిర్మించడంలో ప్రతి ఒక్కరి కృషి అవసరమని సూచించారు.స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల రోజులు ప్రణాళికలు నిర్మించుకొని ప్రణాళిక బద్ధంగా పనిచేయాల్సిన పని ఉందని తెలియజేశారు. %అష్ఎ, జూజూ్ష్, ఇంతీఎ% కౌన్సిలర్స్ అందరూ సంపూర్ణ సురక్ష కేంద్రానికి రిఫరల్ కేసులు పంపించి వారితో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్ గారు మాట్లాడుతూ కౌన్సిలర్స్ స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అలాగే డిస్టిక్ ఐ సి టి సి సూపర్వైజర్ సంపతయ్యగారు మాట్లాడుతూ తల్లి నుండి బిడ్డకు సిఫిలిస్ హెచ్ఐవి రాకుండా వైద్యం సేవాల్ని అందించుకోవాలని రాబోయే తరాలు సురక్షితంగా ఉండేలా పనిచేయాలని తెలియజేశారు. మరియు సంపూర్ణ సురక్ష మేనేజర్ కొత్తపల్లి రమేష్ గారు మాట్లాడుతూ కౌన్సిలర్ల అందరూ రిస్క్ ఉన్న పేషంట్లని సంపూర్ణ సురక్ష కేంద్రానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ రామకృష్ణ, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ చింతల లింగ స్వామి, %జూజూ్ష్% కౌన్సిలర్ వసంత, డైరెక్టర్ నందిని గారు సంపూర్ణ సురక్ష ఔట్రిచ్ వర్కర్స్ వేణు, శ్రీలక్ష్మి మరియు గ్రీన్ క్రాస్ సొసైటీ, సీడ్ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు..ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గవర్నమెంట్ హాస్పిటల్లలో పనిచేసే %అష్ఎ, జూజూ్ష్, ఇంతీఎ% కౌన్సిలర్లు, సంస్థల కోఆర్డినేటర్స్,లింకు వర్కర్స్ 160 మంది వరకు పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీ ఉపాధ్యాయులారా ఏకంకండి
## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి పూల రవీందర్ నీ. గెలిపించండి
## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ ఉపాధ్యాయ ఎన్నికలలో బీసీ అభ్యర్థి అయినటువంటి పూల రవీందర్ గారిని గెలిపించాలని కోరుతూ మిర్యాలగూడలో మహాత్మా జ్యోతిరావు పూలే. భవన్ లో బీసీ యువజన సంఘం సమావేశం లో. బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు బీసీలే. ఉన్నప్పటికీ కొన్ని యూనియన్లు అగ్రవర్ణాలను అభ్యర్థులుగా కేటాయించి బీసీ ఉపాధ్యాయులను ఓటు వేసే వ్యక్తిలానే చూస్తున్న అగ్రవర్ణాలకు చెంపపెట్టుల బీసీలందరూ సంఘటితంగా బీసీ అభ్యర్థులకు మన ఓటు మన వాళ్లకే వేసుకొని ఉపాధ్యాయుల ఐక్యత చాటాలని అన్నారు రాష్ట్రంలో పెద్ద ఎత్తున బీసీ ఉద్యమం ముందుకు పోతున్న సందర్భంలో రాష్ట్రం లో రెండు ఎమ్మెల్సీ ఎన్నికల లో బీసీలు విజయం సాధిస్తే రాష్ట్రంలో బీసీ వాదం బలపడుతుందని అలాగే భవిష్యత్తులో మన బీసీ రాజ్యం వస్తుందని ఆయన అన్నారు అగ్రవర్ణాలకు %జు,ఔ,ా% రిజర్వేషన్లు



రాత్రికి రాత్రి ప్రకటించి బీసీ పిల్లల ఉద్యోగాలు తన్నుకు పోయిన సందర్భం ఉపాధ్యాయులు మరిచిపోవద్దని ఆయన అన్నారు ఎంతోమందికి సమాజంలో జరిగే అన్యాయాలు అక్రమాలు గురించి ఎంతోమందికి విద్యను బోధించే ఉపాధ్యాయులు దయచేసి ఈసారి మన ఓటు మనవాళ్ళకే వేసుకుని భవిష్యత్తు రాష్ట్ర రాజకీయంలో బీసీలే క్రియాశీలకంగా ఉండే అవకాశం ఉంటుంది బీసీ ఉపాధ్యాయ సోదరులందరికీ చేతులు జోడించి నమస్కరించి చెప్తున్నా మన ఓటు మన భవిష్యత్తు దయచేసి ఈసారి మన ఓటు మన అభ్యర్థి అయినటువంటి పూల రవీందర్ గారికి వేసి భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యం వచ్చేలా పోరాటం చేద్దామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో. దాసరాజు జయరాజ్, మహేష్ గౌడ్,సురేష్ యాదవ్,గంగాధర్, ఉపేందర్, రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## JYG ఫౌండేషన్ పేదవాడి చిరునవ్వే లక్ష్యంగా ముందుకు

**నమస్తే హైదరాబాద్ :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న' అన్న విశ్వమాత మదర్ థెరిస్సా మాటలే ఆయనకు స్ఫూర్తి. సమాజం మనకు ఏమి ఇచ్చింది అనకుండా అ సమాజానికి మనమేమి ఇచ్చాం అనుకునే మనస్తత్వం ఆయనది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తూ నిత్యం వారికి తమ వంతు సాయం అందిస్తూ విద్యార్థుల, పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతున్నాడు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. %జే+% ఫౌండేషన్ ఫౌండర్ జడల యశీల్ గౌడ్ ఈ సంస్థ ద్వారా గత 5 సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించారు. ఈ సామాజిక సేవలో తరిస్తున్న %జే+% ఫౌండేషన్ పై ప్రత్యేక కథనం



# సినిమా



# ఇండస్ట్రీలో విషాదం.

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ఇండస్ట్రీలోని యువ నిర్మాత కేదార్ సెలగంశెట్టి కన్నుమూసినట్లు సమాచారం. దుబాయ్ లో ఆయన మంగళవారం మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన గం గం గణేశా సినిమాకు కేదార్ నిర్మాతగా వ్యవహరించారు. టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, బన్నీ వాసు, ఆనంద్ దేవరకొండకు కేదార్ అత్యంత సన్నిహితులు అని సమాచారం. బన్నీ వాసు ప్రొద్బలంతోనే కేదార్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినట్లు సమాచారం. గతంలోనూ ముత్తయ్య అనే సినిమాకు కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.ఆ తర్వాత ఆనంద్ దేవరకొండ నటించిన గం గం గణేశా సినిమాను నిర్మించారు. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ సినిమాను నిర్మించేందుకు రెడీ అయ్యారు. డైరెక్టర్ సుకుమార్, విజయ్ కాంబోలో రాబోతున్న సినిమాను కేదార్ నిర్మించనున్నారు. ఇప్పటికే సుకుమార్ కు అడ్వాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అనుహ్య పరిస్థితుల్లో ఆయన మరణానికి సంబంధించిన వార్త ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీని షాక్ కు గురిచేసింది. ప్రస్తుతం ఇండస్ట్రీలోని చాలా మంది దుబాయ్ లోనే ఉన్నారు. ఓ నిర్మాత కొడుకు పెళ్లికి దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే ఆ వివాహానికి కెదార్ వెళ్లాడా.. ? ఇటీవల జరిగిన పాక్ ఇండియా మ్యాచ్ కోసం వెళ్లాడా అనేది తెలియాల్సి ఉంది.



# నారింజ రోజూ ఒకటి తింటే దివ్యౌషధం అంట..



రోజుకు ఒక ఆపిల్ తినడం వల్ల వైద్యుడికి దూరంగా ఉండొచ్చని వైద్య నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు.. ఆపిల్ ఒక్కటే కాదు.. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరెంజ్ తినడం ద్వారా.. మీరు చాలా వరకు ఒత్తిడి లేకుండా ఉంటారని.. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం వల్ల ఒక వ్యక్తిలో డిప్రెషన్ 20 శాతం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ %–% మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ పరిశోధకులు తెలిపారు. మైక్రోబయోమ్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. మీరు ప్రతిరోజూ ఒక నారింజ పండు తింటే, నిరాశ ప్రమాదం తగ్గుతుందని పేర్కొంది.హార్వర్డ్ మెడికల్ స్కూల్ %–% మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ మెహతా నేతృత్వంలో జరిగిన ఈ అధ్యయనంలో, సిట్రస్ పండ్లు పేగులో కనిపించే బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయని.. మానసిక స్థితిని మెరుగుపరిచే రెండు మెదడు రసాయనాల ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయని కనుగొన్నారు. సిట్రస్ పండ్లలో సెరోటోనిన్, డోపమైన్ కనిపిస్తాయి. ఇది నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది.

సిట్రస్ పండ్లలో ఎన్నో పోషకాలు..


పరిశోధకులు 100,000 కంటే ఎక్కువ మంది మహిళలను అధ్యయనం చేశారు. నారింజ వంటి సిట్రస్ పండ్లు తినడం వల్ల నిరాశ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు కనుగొన్నాయి. ఎందుకంటే సిట్రస్ పండ్లు ఫేకాలిబాక్టీరియం ప్రస్నిట్జి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. ఇది మానవ ప్రేగులలో కనిపించే ఒక రకమైన మంచి బ్యాక్టీరియా. ఇది న్యూరోట్రాన్స్మిటర్లు సెరోటోనిన్ మరియు డోపమైన్ లను పెంచుతుంది.. నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది.. మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

మానసిక ఒత్తిడిని తగ్గించడానికి నారింజ పండ్లు తినండి..

హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రాజ్ మెహతా మాట్లాడుతూ.. నారింజలో లభించే పోషకాలు.. ప్రేగులకు మంచివి.. ఇది మానసిక స్థితిని బాగా ఉంచుతుందని అన్నారు. మీరు మీ ఆహారంలో సిట్రస్ పండ్లను చేర్చుకుంటే, మీరు ఖచ్చితంగా నిరాశ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. సిట్రస్ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడం, ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడం, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం వంటి అనేక లక్షణాలను కలిగి ఉన్నాయని డాక్టర్ రాజ్ మెహతా అన్నారు. సిట్రస్ పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వీటిని రెగ్యులర్‌గా తినాలని సూచించారు.

# నెలకు రూ.250 పెట్టుబడితో లక్షల్లో రాబడి..

ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ఇటీవల జననివేష ఎస్ఐపీను ప్రారంభించింది, ఈ ఎస్ఐపీల్లో కేవలం నెలకు రూ.250 పెట్టుబడితో పెట్టుబడి ప్రయాణం ప్రారంభించవచ్చు. గ్రామీణ, సెమీ–అర్బన్, పట్టణ ప్రాంతాల నుంచి చిన్న మొత్తాలతో పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ఈ స్కీమ్‌ను లాంచ్ చేశారని నిపుణులు చెబుతున్నారు. ఎస్ఐపీలో ముఖ్యమైన విషయం స్థిరత్వం. మీ పెట్టుబడి మొత్తం చిన్నదా కాదా అనేది పట్టింపు లేదు, కానీ మీరు పెట్టుబడి పెడుతూనే ఉన్నంత వరకు మీ కార్పస్ పెరుగుతుంది. అలాగే భవిష్యత్‌లో అనేక రెట్లు రాబడిని ఇవ్వగలదు. కాబట్టి పెట్టుబడిదారులు జననివేష్ కింద నెస్‌బీఐ బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది హైబ్రిడ్ డైనమిక్ ఆస్తి కేటాయింపు పథకంగా ఉంది. రిస్క్‌ను నిర్వహిస్తూనే రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి ఈక్విటీ, డెట్ రెండింటిలోనూ పెట్టుబడి పెడుతుంది. ప్యూర్ ఈక్విటీ లేదా డెట్ ఫండ్ల మాదిరిగా కాకుండా బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ మార్కెట్ తిరోగమనాల సమయంలో స్థిరత్వాన్ని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎస్‌బీఐ బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌లో జననివేష్ కింద ఎస్ఐఈపీ ద్వారా ప్రతి నెలా రూ. 250 స్థిరంగా మరియు శ్రద్ధగా పెట్టుబడి పెడితే మీ కార్పస్ 40 సంవత్సరాల తర్వాత సంవత్సరానికి 12 శాతం రాబడితో సుమారు రూ. 29,70,605 లక్షలు అవుతుంది. తద్వారా మొత్తం రూ.1,20,000 పెట్టుబడితో 40 సంవత్సరాలలో రూ.28,50,605 లాభం వస్తుంది. ఎస్‌బీఐ బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ మొత్తం ఏయూఎం జనవరి 31, 2025 నాటికి రూ. 33305.48 కోట్లుగా ఉంటే ప్రస్తుత ఎన్ఏవీ రూ. 14.40గా ఉంది.



వినియోగదారులు ఎస్‌బీఐ యోనో ప్లాట్‌ఫామ్, పేటీఎం, గ్రో, జిరోదా వంటి ఇతర ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లలో మ్యూచువల్ ఫండ్‌ను తెరవవచ్చు.

పేటీఎంలో జన్‌నివేష్ ఎస్ఐపీలో పెట్టుబడి పెట్టాలంటే మీ పేటీఎం యాప్ తెరవాలి.

జననివేష్ ఎస్ఐపీ ఏ250 ట్యాబ్‌పై క్లిక్ చేయాలి.

మీరు మొత్తాన్ని ఎంచుకోవచ్చు (రోజువారీ, వారపు, నెలవారీ) ఎంపికను ఎంటర్ చేయాలి

మీరు పాన్ నంబర్‌ను నమోదు చేయాలి. కేవైసీ, ఎస్ఐపీ సెట్‌ను పూర్తి చేయాలి.

పేటీఎం ఆటోమేటిక్ ప్రాతిపదికన చెల్లింపును ప్రతి నెలా చేసుకోవచ్చు.

# ఇంగ్లండ్ ఓటమికి కారణమైన సొంత దేశ ఆటగాడు!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి ఇంగ్లండ్ నిష్క్రమించింది. బుధవారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బట్లర్ సేన 8 పరుగుల తేడాతో ఆఫ్ఘానిస్థాన్ చేతిలో ఓటమి పాలైంది. ఇక మార్చ్ 1న సౌతాఫ్రికా మిగిలి ఉన్న మ్యాచ్ ఇంగ్లండ్‌కు నామమాత్రమే. సౌతాఫ్రికాకు మాత్రం చాలా కీలకం. ఆ విషయం పక్కనపెడితే.. గ్రూప్–బీలో బలహీనమైన టీమ్‌గా ఉన్న ఆఫ్ఘాన్ చేతిలో ఓటమిపాలవ్వడం ఇంగ్లండ్‌కు గట్టి షాక్. నిజానికి ఇంగ్లండ్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగింది. కానీ, తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారీ స్కోర్ చేసినా ఓటమి పాలైంది. ఇప్పుడు ఆఫ్ఘాన్ చేతిలో భారీ స్కోర్ ఛేజ్ చేయలేకపో పరాజయం పొందింది.కాగా, ఆఫ్ఘాన్ చేతిలో ఓటమే ఇంగ్లండ్‌ను ఎక్కువగా బాధిస్తోంది. అయితే.. ఆఫ్ఘాన్ అంతలా చెలరేగడానికి, ఇంగ్లండ్ ఓడిపోవడానికి కారణం మాత్రం.. మరో ఇంగ్లండ్ మాజీ ఆటగాడు. అతనే జోనాథన్ ట్రోట్. 2009 నుంచి 2015 మధ్య కాలంలో ఇంగ్లండ్ తరఫున టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా ఆడిన ట్రోట్.. 2022 నుంచి ఆఫ్ఘనిస్థాన్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. అతని కోచింగ్‌లో ఆఫ్ఘనిస్థాన్ మంచి ప్రదర్శన కనబరుస్తున్న విషయం తెలిసిందే. గతంలో 2023 వన్డే వరల్డ్ కప్‌లో కూడా ఆఫ్ఘాన్ ఇంగ్లండ్ ను ఓడించింది. ఇప్పుడో మరోసారి ఆ టీమ్ ను ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంటికి పంపింది. ఇలా ఆఫ్ఘాన్ విజయాల వెనుక కనిపించని శక్తిగా అతనే ఉన్నాడు.నిజానికి ట్రోట్ ఇంగ్లండ్ దేశస్థుడు కాదు. సౌతాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో పుట్టి పెరిగాడు. సౌతాఫ్రికా తరఫున అండర్–15, అండర్–19 క్రికెట్ కూడా ఆడాడు. కానీ, ఆ తర్వాత ఇంగ్లండ్‌కు వెళ్లి అక్కడ దేశవాళి క్రికెట్‌లో రాణించి.. జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. 2009లో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్ చివరి టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఆడిన తొలి టెస్ట్‌లోనే సెంచరీ సాధించి.. అందరి దృష్టిని ఆకర్షించాడు. 2011లో ఐసీసీ క్రికెట్ ఆఫ్ ది ఇయర్‌గా కూడా ఎంపికయ్యాడు ట్రోట్. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక.. కోచింగ్ వైపు సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాడు. 2022లో ఆఫ్ఘాన్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టి.. ఆ టీమ్‌ను అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడు. ఇప్పుడు తన సొంత జట్టుకు వ్యతిరేకంగా గెలిచేంత స్ట్రాంగ్‌గా ఆఫ్ఘాన్ టీమ్‌ను బిల్డ్ చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 27-02-25 (4).pmd 4 2/27/2025, 7:48 AM